ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 13, జూలై 2023

# బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు

**- కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** వచ్చే ఆదివారం అంబర్ పేట డివిజన్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న బోనాల పండుగ కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇయ్యాల గురువారం న్యూ పటేల్ నగర్ లోని బుజిలి మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద విద్యుత్ దీపాలు అలంకరణ పనులను ఆయన పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, లవంగు ఆంజనేయులు, సింగ జోగి శ్రీనివాస్, ధరం కాంత్, హరి, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



బుజిలీ మహంకాళీ ఆలయం వద్ద పండగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ...



**మీరా మా గురించి మాట్లాడేది?: బొత్సపై తెలంగాణ మంత్రుల ఫైర్**

2



**తెలంగాణకు ఎల్లో అలెర్ట్.. రాన్నున్న 2 రోజుల్లో భారీ వర్షాలు.. ముఖ్యంగా ఆ 8 జిల్లాల్లో..**

2



**కేంద్రంతో అగ్రిమెంట్ చేసుకున్నారు.. కేసీఆర్ సర్కార్‌పై రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు..**

2

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం

## లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయాల్టీ న్యూస్, అంబర్ పేట, జూలై 13:** పేద, మధ్యతరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తోందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. ఇయ్యాల గురువారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన సయ్యదా షాహెదాకు రూ.60వేలు, సాయిబాబుకు రూ.14 వేలు, మసీద్ వాలా అబ్దుల్ రజాఖ్ అలీకి రూ.30వేలు, సుదర్శన్ కు రూ.60 వేలు, గణేష్ కు రూ. 48 వేలు, అఫ్జల్ బేగం కురూ.30వేలు, ఎం. వినోద్ కుమార్ కు రూ. 15,500, మొహమ్మద్ అబ్దుల్ వహీద్ కు రూ.14 వేలు, బి. పార్వతి కి రూ. 11వేలు, కృష్ణమూర్తి కి రూ.16 వేలు, సైరా ఖాటూన్ కు రూ.11 వేలు, సనా తబస్సుమ్ కు రూ.60 వేలు, పి. ఉమారాణి కి రూ.1 లక్ష మొత్తం రూ.4,69,500 విలువ గల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవఖానల్లో చికిత్స పొందిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి గోల్నాక తులసి నగర్ కాలనీలోని తన ఆఫీసు అధికారులు దగ్గరుండి అన్ని వివరాలు తీసుకొని సులువుగా నమోదు పూర్తి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



అంబర్ పేట క్యాంప్ ఆఫీస్ వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# ఈ నెల 23న బర్కత్ పుర మాడ్రన్ పార్క్ ఓపనింగ్...

## పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** అన్ని హంగులతో కొత్త రూపు సంతరించుకున్న బర్కత్ పుర హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్కును ఈ నెల 23న ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. ఇయ్యాల గురువారంహెచ్ఎండీఏ అధికారులతో కలిసి బర్కత్ పుర పార్కును ఆయన సందర్శించారు. అక్కడి తుది దశ పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



బర్కత్ పుర పార్కును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



# 'హైలెవల్ పొలిటికల్ ఫోరమ్' వేదికగా కిషన్ రెడ్డి స్పీచ్...కేంద్రమంత్రి యూఎస్ టూర్.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** అమెరికాలోని న్యూయార్క్ వేదికగా ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరమ్ సమావేశాల్లో ప్రసంగించేందుకు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి.. నిన్న బుదవారం రాత్రి ఢిల్లీ నుంచి బయలుదేరి వెళ్లారు. అమెరికా కాలమానం ప్రకారం.. 14వ తేదీ మధ్యాహ్నం 1.15 నుంచి ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న



ఈ సమావేశాల్లో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు. కిషన్ రెడ్డికి పర్యాటక మంత్రిగా అరుదైన గౌరవం ఈ సమావేశాలకు ఆహ్వానం అందుకున్న మొదటి భారత పర్యాటక మంత్రిగా అరుదైన గౌరవాన్ని అందుకున్నారు కిషన్ రెడ్డి. 'జీ-20 టూరిజం చైర్' హోదాలో ఈ అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గొన బోతున్నారు.

ఇటీవలే గోవాలో జరిగిన జీ-20 దేశాల పర్యాటక మంత్రుల సమావేశాలు విజయవంతంగా జరగడం, 'గోవా రోడ్‌మ్యాప్' రూపంలో భారతదేశం చేసిన ప్రతిపాదనలకు సభ్యదేశాలు, ఆతిథ్యదేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. జీ-20 టూరిజం చైర్ హోదాలో హాజరుకానున్న కేంద్రమంత్రి

ఈ నేపథ్యంలో 'పర్యాటక రంగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, అత్యవసర కార్యాచరణ కోసం దేశాలను, వివిధ భాగస్వామ్య పక్షాలను (వ్యాపార సంస్థలు) ఏకం చేయాల్సిన ఆవశ్యకత' థీమ్ తో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఇందులో ప్రపంచంలోని వివిధ దేశాల ప్రతినిధులు, బడా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి కిషన్‌రెడ్డి ప్రసంగించనున్నారు. అమెరికాలోని భారత కాన్సులేట్ కార్యక్రమం : అమెరికా పర్యటన సందర్భంగా 14, 15 తేదీల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. పలు చారిత్రక మ్యూజియంలను సందర్శించనున్నారు. పలు పర్యాటక రంగ సంస్థల ప్రతినిధులతో చర్చించనున్నారు. భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో ఉంటున్న భారత సంతతి ప్రజలు, ప్రముఖులతో నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొని, ప్రసంగిస్తారు. అనంతరం 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ' సమావేశంలోనూ కిషన్ రెడ్డి పాల్గొననున్నారు.

అక్కడినుంచి లండన్ బయలుదేరి వెళ్లనున్న జి.కిషన్ రెడ్డి ఈ నెల 19వ తేదీ ఉదయం ఢిల్లీ తిరిగి చేరుకోనున్నారు.

# చిన్న వానలకే చిత్తడిగా రోడ్డు...

## సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్ దూసరి ఆదేశం



ఆక్వా హోటల్ వద్ద రహదారిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** గోల్నాక డివిజన్ రహదారి ఆక్వా హొటల్ సమీపంలో గత కొన్ని రోజులుగా చిన్న వానకే రహదారి చిత్తడిగా మారుతోంది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ స్థానికులు కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆమె సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ ఇయ్యాల గురువారం డీఈ ప్రవీణ్ కుమార్, వర్క్ ఇన్ స్పెక్టర్ మనోహర్ తదితర అధికారులతో కలసి సమస్యను పరిశీలించారు. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చేపట్టాలని సూచించారు.

# ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అతి రుద్ర మహాయాగం..

## పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అతి రుద్ర మహాయాగం నిర్వహించారు. ఈ యాగంలో నిన్న రాత్రి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు పులిజాల గెల్వయ్య, ఎర్రబోలు నరసింహరెడ్డి, మోర శ్రీరాములు ముదిరాజ్, మిరాల రవీంతర్ తదితరులు పాల్గొన్నారు.

అతి రుద్ర మహాయాగంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# బోనాల పండక్కి రావాలి..

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి ఆహ్వానం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** అంబర్ పేట్ మహంకాళీ దేవస్థాన సమితి ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించే ఆషాడ మాసం బోనాల జాతరకు హాజరు కావాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని సేవస్థాన సేవా సమితి ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు ఇయ్యాల ప్రతినిధులు మంత్రిని కలిసి ఆహ్వానం పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో దేవస్థాన సేవా సమితి చీఫ్ అడ్వైజర్ కె. దుర్గాప్రసాద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి డీపీ రెడ్డి , గిరిధర్ గౌడ్ ఉన్నారు

మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కె.పద్మావతి డీపీ రెడ్డి తదితరులు



# తెలంగాణ నుంచి ప్రధాని మోదీ పోటీ.!

## మన సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి చేసే ఛాన్స్...?

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** సార్వత్రిక ఎన్నికలు దక్షిణ భారతదేశం, ముఖ్యంగా తెలంగాణపై గణనీయమైన దృష్టిని తీసుకువస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రియాంక గాంధీ మెదక్, లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేయవచ్చని ఊహాగానాలు చెలరేగుతుండగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా తెలంగాణలోని లోక్‌సభ నియోజకవర్గాన్ని తన పోటీకి పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సార్వత్రిక ఎన్నికలకు మోదీ నిజంగానే తెలంగాణా నియోజకవర్గాన్ని ఎంచుకుంటారో లేదో అనిశ్చితంగానే ఉన్నప్పటికీ, ప్రధానమంత్రి ఈ ప్రాంతం నుండే పోటీ చేస్తారని బిజెపి నేతలు గట్టిగా చెబుతున్నారు. ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేని కర్ణాటకలో బీజేపీ పరాజయం పాలైన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాల నుంచి 170 సీట్లు కైవసం చేసుకోవడంపై బీజేపీ దృష్టి పెట్టింది. బీఆర్ఎస్‌కి సవాల్‌గా కాంగ్రెస్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో.. ప్రధాని మోదీని దక్షిణ భారతదేశం నుంచి పోటీ చేసేలా చేసి, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని బీజేపీ అభ్యర్థులకు ప్రయోజనం చేకూర్చాలని నిర్ణయించారు. తెలంగాణలోని మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రియాంక గాంధీని పోటీకి దింపేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారనే వార్తల నేపథ్యంలో తెలంగాణలోని ఒక నియోజకవర్గం నుంచి ప్రధాని నరేంద్ర మోదీని పోటీకి దింపాలనే ప్రతిపాదనను బీజేపీ చురుకుగా పరిశీలిస్తోంది. తొలుత కర్ణాటక లేదా తమిళనాడులోని లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రధాని మోదీ పోటీ చేయాలని బీజేపీ నేతలు మొగ్గుచూపారని వర్గాలు సూచిస్తున్నాయి. ఈ రాష్ట్రాల్లో ఆయన అభ్యర్థిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలు జరిగాయి. అయితే తాజాగా తెలంగాణలో ప్రియాంక గాంధీకి మార్గం సుగమం చేసేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేయడంతో తెలంగాణ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఓ ప్రముఖ నేతను రంగంలోకి దింపేందుకు బీజేపీ వ్యూహరచన చేసింది. బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలోని ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకుంటే, సికింద్రాబాద్‌కే ఆయన ప్రాధాన్యత ఇస్తారు. ప్రస్తుతం కేంద్ర మంత్రి, ఆ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



గతంలో ఈ నియోజకవర్గంలో బీజేపీకి గట్టి పట్టు ఉంది. తెలంగాణకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం ఆసక్తికర మలుపు తిరుగుతుందని భావిస్తున్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## ఎంసెట్ బైపీసీ విద్యార్థులకు కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** టీఎస్ ఎంసెట్ ద్వారా ఫార్మసీ, బయోటెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే బైపీసీ విద్యార్థులకు కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. బీ ఫార్మసీ, ఫార్మ్ డీ, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్, బయో మెడికల్ ఇంజినీరింగ్, బయోటెక్నాలజీ కోర్సుల్లో ఈ కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు పొందొచ్చు. సెప్టెంబర్ 2, 3 తేదీల్లో బైపీసీ విద్యార్థులు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. 4, 5 తేదీల్లో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. 4 నుంచి 7వ తేదీ వరకు ఎంసెట్ బైపీసీ అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. 11వ తేదీన బీ ఫార్మసీ, ఫార్మ్ డీ తొలి విడుత సీట్ల కేటాయింపు చేస్తారు. సెప్టెంబర్ 17 నుంచి ఎంసెట్ బైపీసీ తుది విడుత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. 23న ఫార్మా, బయోటెక్నాలజీ కోర్సులకు తుది విడుత సీట్లను కేటాయించనున్నారు. సెప్టెంబర్ 24న స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల కానున్నాయి.



# కేంద్రంతో అగ్రిమెంట్ చేసుకున్నారు.. కేసీఆర్ సర్కార్‌పై రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** నా మాటలను కేటీఆర్ ఎడిట్‌చేసి అతి తెలివి ప్రదర్శించారు.. దుష్ప్రచారం చేశారు.. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌తో చర్చకు సిద్ధం.. అంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను వక్రీకరించారంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం మీడియాతో మాట్లాడారు. తాను టీపీసీసీ చీఫ్ హోదాలోనే తానా సభకు హాజరయ్యానని.. కాంగ్రెస్ విధానాలను వివరించడానికే అక్కడికి వెళ్లానంటూ పేర్కొన్నారు. కేటీఆర్ నా మాటలను వక్రీకరించారు.. నా మాటలను ఎడిట్‌చేసి కేటీఆర్ అతి తెలివి ప్రదర్శించారంటూ ఫైర్ అయ్యారు రేవంత్ రెడ్డి.. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌తో చర్చకు సిద్ధమని.. ఆనాటి బషీర్‌బాగ్ కాల్పులకు కేసీఆరే కారణమంటూ రేవంత్ పేర్కొన్నారు. ఉచిత కరెంట్‌కు వ్యతిరేకంగా ఆనాడు కేసీఆర్ స్టేట్‌మెంట్లు ఇచ్చారు..

బషీర్‌బాగ్‌లో రైతులను కాల్చి చంపించిందే కేసీఆర్ అంటూ ఆరోపించారు. కాంగ్రెస్ వల్లే ఈరోజు తెలంగాణలో విద్యుత్ వెలుగులు అని పేర్కొన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రెస్‌మీట్ తర్వాత విద్యుత్ కోసం టీకాంగ్రెస్ పోరాడిందన్నారు. అందుకే, వినియోగం పద్ధతిన తెలంగాణకు 53శాతం విద్యుత్ వచ్చిందన్నారు. జనాభా ఎక్కువ ఉన్నా ఏపీకి 47శాతమే విద్యుత్ కేటాయించారన్నారు. నేను రైతు బిడ్డను, కేటీఆర్‌లాగా అమెరికాలో పనిచేయలేదన్నారు. కేటీఆర్, బీఆర్ఎస్ చిల్లర రాజకీయం చేస్తున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం మాట వినకుండా అధిక రేటుకు విద్యుత్ కొంటున్నారు.. కేంద్రం విద్యుత్ ఇస్తామన్నా వినకుండా సొంత



ప్లాంట్‌లు కట్టారన్నారు. నిషేధించిన టెక్నాలజీతో విద్యుత్ ప్లాంట్‌లు నిర్మించారు.. కమీషన్ల కోసం విద్యుత్ సంస్థలను అప్పులపాలు చేశారన్నారు.

విద్యుత్ సంస్థలను కేసీఆర్ కుప్పకూల్చారు.. కేంద్రం ర్యాంకుల్లో సి-మైనస్ గ్రేడ్‌లో తెలంగాణ ఉందని.. ఉచిత విద్యుత్ పేరుతో దోచుకుంటున్నారంటూ మండిపడ్డారు.



## మీరా మా గురించి మాట్లాడేది?: బొత్సపై తెలంగాణ మంత్రుల ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** తెలంగాణ విద్యా వ్యవస్థలో చూచిరాతలు, కుంభకోణాలు రోజూ చూస్తున్నామంటూ ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బొత్సపై తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నువ్వా మాకు చెప్పేదంటూ కౌంటర్ ఇస్తున్నారు. "బొత్స సత్యనారాయణ, ముందు నువ్వు తెలుసుకో.. నీ దగ్గర ఉన్న గురుకులాలు ఎన్ని.. మా దగ్గర ఎన్ని ఉన్నాయో చూడు. నీ తలకాయ ఎక్కడ పెట్టుకుంటావు.. నీ దగ్గర విద్యా వ్యవస్థ ఉందా.. నువ్వా మా విద్యార్థుల గురించి మాట్లాడేది" అని మంత్రి గంగుల కమలాకర్ నిప్పులుచెరిగారు. తెలంగాణపై ఇంకా కుట్రలేనా అంటూ విరుచుకుపడ్డారు. తాము ఏపీ జోలికి వెళ్లలేదని.. కానీ వాళ్లు మాట్లాడుతున్నందుకు తాము ఏం చేశామనేది చెప్పుకోవాల్సి వస్తోందని గంగుల అన్నారు. మరో మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాజధాని ఎక్కడంటే చెప్పుకోలేని పరిస్థితిలో ఏపీ ఉందని ఎద్దేవా చేశారు. వారికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదని మండిపడ్డారు. "బొత్స ఎవరు? వోక్స్‌వాగన్ కార్లను చూస్తే గుర్తొచ్చేది ఆయనే కదా. ఉమ్మడి ఏపీలో ఆయన ఎన్నో కుంభకోణాలు చేశారు" అని ఆరోపించారు. గతంలో ఏపీపీఎస్సీలో స్కామ్‌లు జరిగాయని ఆరోపించారు.

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ముందు ఏపీ ప్రజల బాగోగులు చూసుకోవాలని బొత్సకు హితవు పలికారు. ఆ తర్వాత తెలంగాణ గురించి ఆలోచించాలని అన్నారు.

## తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారనేది పచ్చి అబద్ధం: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** తెలంగాణ మంత్రి కేటీఆర్‌కు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఓపెన్ చాలెంజ్ విసిరారు. రాష్ట్రంలో 11 గంటలకు మించి రైతులకు ఉచిత కరెంట్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. 24 గంటల ఉచిత కరెంటు అనేది పచ్చి అబద్ధమని మండిపడ్డారు. ఇయ్యాల యాదాద్రి



భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలం బండ సోమారం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ను వెంకట్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. బండ సోమారం సబ్ స్టేషన్ బుక్ లో అన్ని వివరాలు ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్లు పని లేక ధర్నాలు చేశారని మండిపడ్డారు."పది లేదా పదకొండు గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదు. మధ్యలో కూడా పవర్ కట్ అవుతోంది. 24 గంటలు కరెంట్ అంటున్న కేటీఆర్ ను బండ సోమారం సబ్ స్టేషన్ నుంచే ప్రశ్నిస్తున్నా" అని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి 11 గంటల కంటే ఎక్కువగా విద్యుత్ ఇస్తే రాజీనామాకు సిద్ధమని చెప్పారు.

## హిమాన్షును చూసి కేసీఆర్, కేటీఆర్ నేర్చుకోవాలి..?

### 45 రోజులే డెడ్ లైన్..లేదంటే..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** తెలంగాణ ప్రభుత్వంపై నిరుద్యోగులు కదం తొక్కారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో లక్డికాపుల్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. నిరుద్యోగులకు మద్దతుగా రాజ్య సభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆందోళనకు దిగారు. రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్రంలో వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. 45 రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ను విడుదల చేసి పోస్టులను భర్తీ చేయాలని...లేనిపక్షంలో రాష్ట్రంలో ఎమ్మెల్యేలను , మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు లేకపోవడం కారణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. టీచర్ల ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారని చెప్పారు. టీచర్లు లేరనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం లేదన్నారు. పిల్లలు రావడం లేదనే సాకుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోందని ఆరోపించారు. తన మనవడు హిమాన్షును చూసి కేసీఆర్, కేటీఆర్ నేర్చుకోవాలన్నారు....



## ప్రతి నియోజకవర్గానికి మూడువందల మంది బీసీలకు ఆర్థిక సాయం : మంత్రి గంగుల

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** వెనుకబడిన వర్గాల కులవృత్తులను కాపాడి వారిని మరింత బలోపేతం చేసే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన బీసీ కులవృత్తుల లక్ష ఆర్థిక సహాయం నిరంతర ప్రక్రియని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్(వెల్లడించారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో కరీంనగర్ కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి మాట్లాడారు.

ఈ నెల 15 వ తేదీన నియోజకవర్గంలోని క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన దాదాపు 300 మంది లబ్ధిదారులకు పథకం గ్రౌండింగ్ కొనసాగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేసే ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, అధికార యంత్రాంగం పాల్గొంటారని పేర్కొన్నారు. బీసీ కులవృత్తుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ జిల్లా స్థాయి యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు.




## కేజీఎఫ్ లెవల్లో ఎలివేషన్స్.. పైలెట్ రోహిత్ రెడ్డి వీడియో వైరల్.. కామెంట్స్‌పై క్లారిటీ

**ఇయ్యాల్టి న్యూస్, వికారబాద్, జూలై 13:** తెలంగాణ రాజకీయాల్లో రోజుకో ఇంట్రెస్టింగ్ టాపిక్ చర్చనీయాంశంగా మారుతోంది. ఆ మధ్య ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో హీరో అయిన తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.. ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హీరో అయ్యారు. హీరో అంటే నిజంగా హీరో కాదండీ.. చుట్టూ సెక్యూరిటీ గార్డ్స్... దుమ్ములేపే మ్యూజిక్.. అదిరిపోయే ఎలివేషన్‌తో కాషాయ వస్త్రాల్లోనూ పైలెట్ రోహిత్ రెడ్డి.. మ్యాన్లీగా నడుస్తూ వచ్చిన వీడియో ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు.. ఎలివేషన్ మామూలుగా లేదుగా.. హీరోకు ఏమాత్రం తగ్గట్లేదుగా.. అంటూ ఆయన అభిమానులు, కార్యకర్తలు కామెంట్లు చేస్తున్నారు. కాగా.. ప్రత్యర్థి పార్టీల నేతలు, కార్యకర్తలు మాత్రం.. ఓ రేంజ్‌లో విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వై ప్లస్ సెక్యూరిటీని ఇలా వీడియోలు, ఫొటో షూట్ల కోసం వాడుకోవటం సిగ్గుచేటని.. దుమ్మెత్తిపోస్తున్నారు.

అయితే.. తాండూరు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం 11 రోజుల పాటు అతిరుద్ర మహాయాగాన్ని రోహిత్ రెడ్డి నిర్వహించారు. కాగా.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వై ప్లస్ సెక్యూరిటీతో నడుస్తూ వస్తున్న ఎమ్మెల్యేకు సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి వైరల్ అవుతోంది. ఈ వీడియోలో.. రోహిత్ రెడ్డి మధ్యలో చిరునవ్వుతో నడుస్తూ వస్తుండగా.. ఆయన వెనక నుంచి సెక్యూరిటీ సిబ్బంది ఒక్కొక్కరుగా రెండు వైపులా స్ప్రెడ్ అవుతూ.. ఆయనకు కంచెలా ఏర్పడి ముందుకు సాగుతుంటారు. ఈ వీడియోకు ఓ సినిమా సాంగ్‌ను బ్యాగ్రౌండ్‌గా వేసి.. అదే రేంజ్‌లో ఎడిటింగ్ కూడా చేశారు.

ఇంకేముంది.. దాన్ని సోషల్ మీడియాలో పెట్టటంతో.. జోరుగా వైరల్ అయ్యింది. అటు పాజిటివ్ కామెంట్స్‌తో పాటు నెగెటివ్ విమర్శలు కూడా వెల్లువెత్తాయి. దీంతో... ఈ వీడియో మీద రోహిత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.






## తెలంగాణకు ఎల్లో అలెర్ట్.. రానున్న 2 రోజుల్లో భారీ వర్షాలు.. ముఖ్యంగా ఆ 8 జిల్లాల్లో..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. నైరుతి బంగాళాఖాతం దాన్ని ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో రానున్న రెండు రోజులకు రాష్ట్రంలో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. సగటు సముద్ర మట్టం 4.5 కి.మీ నుంచి 7.6 కి.మీ మధ్య కొనసాగుతుంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఉత్తర జిల్లాలకు ఎల్లో జారీ చేసింది. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చాలా చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. మొత్తం 8 జిల్లాలకు అలెర్ట్ కొనసాగుతుంది.కాగా, రాష్ట్రవ్యాప్తంగా బుధవారం సగటు 6.5 మి.మీ వర్షపాతం నమోదయింది. అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 7.35 సెం.మీ వర్షపాతం. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 30 డిగ్రీల నుంచి 23 డిగ్రీలు వరకు ఉండే అవకాశం ఉంది. ఇంకా పశ్చిమ దిశ నుంచి తెలంగాణ వైపు దిగువ స్థాయి గాలులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో 2, 3 రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

## రేవంత్ రెడ్డి వెనుక ఉన్నది ఆయనే..

### ఎంపీ ధర్మపురి సంచలన ఆరోపణలు


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** ఉచిత విద్యుత్ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రంలో రాజకీయ దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా తప్పుబడుతుంటే.. ఈ అంశంపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వెనుక సీఎం కేసీఆర్ ఉన్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్‌పై కోమటరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడింది తప్పో లేక రేవంత్ రెడ్డి మాట్లాడింది తప్పో చెప్పాలని డిమాండ్ ఆయన చేశారు. ఎమ్మెల్సీ కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్టనర్స్ అని ఆయన ఆరోపించారు. మూడు గంటలు కరెంట్ చాలని రేవంత్ రెడ్డికి ఏ రైతు చెప్పారని అన్నారు. కేసీఆర్ ఆడిస్తే.. రేవంత్ రెడ్డి ఆడుతున్నారని విరుచుకుపడ్డారు. రాజకీయంగా రేవంత్ రెడ్డిని పెంచాలో.. తగ్గించాలో..



అంతా కేసీఆర్ చెప్పినట్లు నడుస్తోందని అన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డికి సీఎం కేసీఆర్ డబ్బులు పంపుతున్నారంటూ ఆరోపించారు. కాంగ్రెస్ బీ ఫాంలు సీఎం కేసీఆర్ చేతి నుంచే వెళ్తాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గెలిచాక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వెళ్ళరని రేవంత్ రెడ్డి గ్యారంటీ ఇవ్వగలరా అంటూ ఎంపీ అరవింద్ వ్యాఖ్యానించారు. కల్వకుంట్ల ఫ్యామిలీపై ఎంపీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/


# అమ్మాయిల కోసం.. అబ్బాయిల ఆత్మహత్య.. ఒకరు ట్రైన్ కింద పడి.. మరొకరు..

**ఇయ్యాల్టి న్యూస్, వికారాబాద్ , జూలై 13:** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అల్లాపూర్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని ఓ యువకుడు నిండు ప్రాణాన్ని తీసుకున్నాడు. ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ చేసుకోవడానికి ముందు యువకుడు తీసిన సెల్ఫీ వీడియో కలకలం రేపుతోంది. ఆ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

మృతుడు మహేష్.. మల్లారెడ్డి కాలేజీలో బీటెక్ చదువుతున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో మరో మెడికో స్టూడెంట్ ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. మృతుడు జగదీష్ నారాయణపేట జిల్లా మద్దూర్‌కు చెందిన వాసిగా గుర్తించారు. జగదీష్ ఆత్మహత్య చేసుకోబోయే ముందు రోజు రాత్రి తన రూమ్‌లో ఓ యువతితో గొడవ పడినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసుకున్న మధురానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# పచ్చని కాపురంలో టమాటా చిచ్చు.. ఇల్లు వదిలి వెళ్లిపోయిన ఇల్లాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూలై 13:** ఆకాశాన్నంటుతున్న టమాటా ధరలు సామాన్యుల జేబులకు చిల్లులు పెట్టడమే కాకుండా కాపురాలు కూడా కూల్చేస్తున్నాయి. భార్యకు తెలియకుండా వంటలో రెండు టమాటాలు వాడిన ఓ వ్యక్తి కాపురం కూలిపోయింది. భర్తపై మండిపడ్డ ఆ ఇల్లాలు తన పిల్లల్ని తీసుకుని ఇంట్లోంచి వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్‌లోని షాడోల్ జిల్లాలో తాజాగా ఈ ఘటన వెలుగు చూసింది. సంజీవ్ బర్మన్ అనే వ్యక్తి స్థానికంగా ఓ టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ పొట్టపోసుకుంటున్నాడు. అతడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఇటీవల అతడు తన భార్యకు చెప్పకుండా వంటలో రెండు టమాటాలు వినియోగించాడు. ఆ తరువాత విషయం తెలిసి భార్య అతడిపై అగ్గిమీద గుగ్గిలమైంది. ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చెలరేగింది. ఈ క్రమంలో ఆమె తన పిల్లల్ని తీసుకుని ఇంట్లోంచి వెళ్లిపోయింది. భార్య కోసం చుట్టుపక్కల వెతికినా ఉపయోగం లేకపోవడంతో సంజీవ్ చివరకు పోలీసులను ఆశ్రయించాడు.



# ఐరాస భద్రత మండలిపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..

## భారత్ లేకుండా ఎలా అంటూ ప్రశ్న

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పేద దేశాల ఎదుగుదలకు భారత్ ఓ లాంటిందని పేర్కొన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా దేశంగా ఉన్న భారత్ చాలా ముఖ్యమైనది.. భారత్ లేకుండా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి పరిపూర్ణం కాదని వెల్లడించారు. ఫ్రాన్స్ నేషనల్ డే సెలబ్రేషన్ల సందర్భంగా మోదీ ఫ్రాన్స్ వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే ఈ పర్యటనకు ముందు ప్రధాని ప్రముఖ ఫ్రెంచ్ డెయిలీ లెస్ ఎకోస్‌తో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వేదికపై నుంచి ఇండియా పోషిస్తున్న పాత్ర గురించి తెలియజేశారు.అలాగే



ఎక్కువ జనాభా.. అతిపెద్ద ప్రజాస్వామ్యం గల ఇండియా.. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశం కానప్పుడు ఆ మండలి ప్రపంచం కోసం ఎలా మాట్లాగలదని ప్రశ్నించారు. ఐక్యరాజ్యసమతి భద్రతా మండలిలో ఎటువంటి మార్పులు జరగాలి.. అలాగే ఇటువంటి వాటి కోసం ఎలాంటి పాత్రను పోషిస్తే బాగుటుంది అన్న విషయాలపై ఇండియాతో సహా ఎన్నో దేశాలు స్పష్టంగా ఉన్నాయని వెల్లడించారు.

# టమోటా ధరల నుంచి పెద్ద ఊరట.. కేంద్రం కీలక నిర్ణయం..!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 13:** ప్రతి వంటకాల్లో వేసే టమోటా ధర విపరీతంగా పెరిగిపోవడంతో వంటగదిలో టమోటాలు లేకుండా పోతున్నాయి. సామాన్యుడు సైతం కొనలేని స్థితిలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో టమోటా ధరల కాస్త ఉపశమనం కలిగించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రజలకు ఖరీదైన టమోటాల నుంచి పెద్ద విక్రయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి టమోటాలను కొనుగోలు చేయాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ నిర్ణయించి, టమోటా ధరలను కట్టడి చేసేందుకు ఎక్కువ వినియోగం ఉన్న పంపిణీ కేంద్రాలకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని వినియోగదారులకు తగ్గింపు ధరలకు టమోటాలు పంపిణీ చేయబడతాయి.




ఉపశమనం పొందబోతున్నారు.టొమాటో ధరల మంటలను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో టమోటాలను రాయితీ ధరలకు విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి టమోటా కొనుగోలు చేయాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

శుక్రవారం నుంచి రాయితీ ధరలకు ఢిల్లీ NCR వినియోగదారులకు టమోటాలు విక్రయించబడతాయి. టమాటా రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.150 నుంచి 200 వరకు నాఫెడ్ ఈ రాష్ట్రాల నుంచి టమాట కొనుగోలు చేస్తుంది. దక్షిణ, పశ్చిమ భారతదేశంలో దాదాపు 56 నుంచి 58 శాతం టమోటాలు ఉత్పత్తి అవుతాయి.

టమాటా సరఫరాలో ఇబ్బందులు, ప్రతికూల వాతావరణం కారణంగా పంట దెబ్బతిందని, దీని కారణంగా టమోటా ధరలు పెరిగాయని ప్రభుత్వం తెలిపింది. నాసిక్ నుంచి కొత్త పంట రావడంతో మధ్యప్రదేశ్ నుంచి కూడా కొత్త పంట వస్తుందని, ఆ తర్వాత టమాటా ధరలు తగ్గవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

# మహోగ్ర యమున.. ఎర్రకోటను తాకిన వరద!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 13:** యమునా నది ప్రమాదకర స్థాయిని మించి మహోగ్రంగా ప్రవహిస్తోంది. ఢిల్లీని ముంచెత్తుతోంది. 45 ఏళ్లలో ఎన్నడూ ఎరుగని వరదలకు దేశ రాజధాని వీధులు నదిలా మారాయి. లోతట్టు ప్రాంతాలే కాదు.. ప్రధాన రోడ్లు, ఇళ్లు నీటిలో చిక్కుకున్నాయి.ఢిల్లీలోని చారిత్రక కట్టడం 'ఎర్ర కోట'ను కూడా వరద నీళ్లు తాకాయి. యమునా ఘాట్ నుంచి ఎర్రకోటకు రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయినప్పటికీ అంత దూరం వరద నీళ్లు వచ్చాయంటే.. పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎర్రకోట చుట్టూ ఉన్న రోడ్లన్నీ నీళ్లతో నిండిపోయాయి. ఇంత దూరం వస్తాయని ఊహించని స్థానికులు.. ఇప్పుడు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. ఎర్రకోట చుట్టూ ఉండే వ్యాపారులు దుకాణాలు మూసివేసి వెళ్లిపోతున్నారు. ఎర్రకోట దాకా వచ్చిన వరద.. ఇంకెంత దూరం పోతుందనేది ఆందోళనకరంగా మారింది.ఎర్రకోట వరకు యమునా నది నీళ్లు రావటం 45 ఏళ్లలో ఇదే తొలిసారి. యమునా నది ఈ స్థాయిలో ప్రవహించటం కూడా ఇదే మొదటిసారి. హిమాచల్ ప్రదేశ్, హర్యానా నుంచి నదిలోకి వరద పోటెత్తటంతో ఈ పరిస్థితి వచ్చిందని ఢిల్లీ ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఈ ఉదయం ఏడు గంటలకు హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీలో యుమున నది 208.46 మీటర్ల స్థాయికి చేరుకుంది. ప్రమాద స్థాయికి మూడు మీటర్ల పైన ప్రవహిస్తోంది. దీంతో ఢిల్లీ లోతట్టు ప్రాంతాల్లో అయితే ఆరు, ఏడుగుల వరకు నీళ్లు వచ్చాయి. పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు బ్రేక్ పడింది.కరెంట్ నిలిపివేశారు.



# ఆహా..! అద్భుతం..

## 14వేల అడుగుల ఎత్తులో చేతిపంపు...

## బోరు నీరు తాగిన కేంద్ర మంత్రి..

**ఇయ్యాల్టి న్యూస్, లడక్, జూలై 13:** లడఖ్ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అంశాలను తన ట్వీట్ ద్వారా షేర్ చేశారు. బుధవారం మనాలి లేహ్ హైవేపై డెబ్రింగ్ గ్రామంలో స్థానికులతో ముచ్చటించారు. ఆ తర్వాత ఆయన చేతి పంపును కొట్టారు. బోర్ పంపు నుంచి వచ్చిన నీటిని తాగి ఆహా..! అంటూ ఆస్వాధించారు. ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇందులో, అతను చేతి పంపును కొట్టడం.. ఆ నీటిని తాగడం.. అద్భుతం అంటూ చెప్పడం మనం ఆ వీడియోలో చూడవచ్చు. ఈ చేతిపంపులు 14,000 అడుగుల ఎత్తులో ఉంది. మనాలి-లేహ్ హైవేపై ఉన్న డెబ్రింగ్ గ్రామంలో ఆయన పర్యటించారు. అక్కడి గ్రామస్థులతో ముచ్చటించారు. ఈ వీడియోను ట్వీట్ చేయడంతో పాటు, హ్యాండ్ పంప్ కొట్టుకుని మంచినీళ్లు తాగడం భిన్నమైన అనుభూతిని కలిగించిందని కేంద్ర మంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ వీడియోను 11 వేల మందికి పైగా లైక్ చేయగా, 1500 మందికి పైగా రీట్వీట్ చేశారు.



# పొరపాటా..? గ్రహపాటా.. మరోసారి నోరు జారిన అమెరికా అధ్యక్షుడు బైడెన్..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మతిపరుపు, తడబాట్ల కారణంగా నిత్యం విమర్శల పాలవుతున్నారు. ఏదో ఒక పొరపాటు చేస్తూ మీడియాకు చిక్కుతున్నారు. తాజాగా అంతర్జాతీయ వేదికపై మరోసారి నోరు జారారు. లుథియానాలో జరిగిన నాటో సదస్సు లో పాల్గొన్న బైడెన్ మైకు ముందు టంగ్ స్లిప్ అయ్యారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ పేరును పలకబోయి.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ అని సంబోధించబోయారు. అయితే వెంటనే తన పొరపాటును గుర్తించిన అధ్యక్షుడు ఆ తర్వాత సరైన మాట పలికారు. అయితే, ఆ సమయంలో బైడెన్ పక్కనే జెలెన్ స్కీ కూడా ఉండటం గమనార్హం. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు నెటిజన్లు 'వ్లాదిమిర్ వొలొదిమిర్ వేర్వేరుగా కనిపించే దగ్గరి పదాలే కావడంతో బైడెన్ పొరపాటు పడి అలా పలికి ఉంటారు' అంటూ సమర్థిస్తున్నారు. అదే సమయంలో కొందరు నెటిజన్లు బైడెన్ ను ఓ ఆట ఆడేసుకుంటున్నారు. 'బైడెన్ విశ్రాంతి తీసుకునే సమయం ఆసన్నమైంది', 'అతను పదవీ విమరణ చేయాల్సిన టైం వచ్చింది' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# పారిస్‌లో ప్రధాని మోదీ.. ఎయిర్‌పోర్ట్‌లో రెడ్ కార్పెట్ వెల్ కమ్ ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఘన స్వాగతం లభించింది. రెండు రోజుల పాటు ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్నారు మోదీ. పారిస్ ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి రెడ్‌కార్పెట్ స్వాగతం లభించింది. ఫ్రాన్స్ జాతీయ దినోత్సవమైన "బస్టిల్ డే" వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు మోదీ. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఆ దేశంలో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం పారిస్ చేరుకున్నారు. అనంతరం శుక్రవారం పారిస్‌లో జరిగే ఫ్రాన్స్ నేషనల్ డే పరేడ్‌లో మోడీ పాల్గొననున్నారు. యూరప్‌లో అతిపెద్ద సైనిక కవాతుగా పేరొందిన ఈ బస్టిల్ డే పరేడ్‌లో మోడీ చేసుకుంటారు.



ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు మోదీ. ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బోర్న్.. ప్రధాని మోడీకి ఎయిర్‌పోర్ట్‌లో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సైనికులు ప్రధాని మోడీకి గౌరవ వందనంతో స్వాగతం పలికారు. దీంతోపాటు ప్రధాని మోడీకి ప్రవాసులు సైతం స్వాగతం పలికారం.. చేతిలో మువ్వెన్నెల జెండాలను చేతబూని.. ప్రధాని మోడీకి స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ వారిని ఆప్యాయంగా పలకరించారు.ఫ్రాన్స్‌తో రఫేల్ జెట్ ఫైటర్లు, సబ్‌మెరైన్ల కొనుగోలుకు ఫ్రాన్స్‌తో ఒప్పందం గౌరవ వందనాన్ని స్వీకరించనున్నారు. ఈ పరేడ్‌లో భారత సైనిక బృందాలు కూడా పాల్గొననున్నాయి.

కాగా.. ప్రధాని మోడీ గౌరవార్థం ఫ్రాన్స్ అధ్యక్షుడు అధికారిక విందుతో పాటు ప్రైవేటు విందును కూడా ఇవ్వనున్నారు.. ఈ పర్యటనలో ప్రధాని మోడీ, మేక్రాన్.. వివిధ అంశాలపై, పలు రంగాల్లో పరస్పర సహకారంపై సుదీర్ఘ చర్చలు జరుపుతారు. దీంతోపాటు.. ప్రధాని మోడీ ప్రవాస భారతీయులు, పలువురు ప్రముఖులతో సైతం భేటీ కానున్నారు.

# తిరుమలలో ఇస్రో శాస్త్రవేత్తలు-చంద్రయాన్ 3 రాకెట్ నమూనాకు పూజలు...

**ఇయ్యాల్టి న్యూస్, తిరుమల, జూలై 13:** ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న చంద్రయాన్ 3 ప్రయోగానికి ఇవాళ కౌంట్ డౌన్ ప్రారంభం కాబోతోంది. రేపు మధ్యాహ్నం 2.35 నిమిషాలకు చంద్రయాన్ 3 మిషన్ నింగిలోకి ఎగరబోతోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే భారత్ ప్రతిష్ట దశదిశలకూ వ్యాపించబోతోంది. అగ్రరాజ్యాల సరసన భారత్ నిలిచేందుకు ఈ ప్రయోగం భారత్ కు




అత్యంత కీలకంగా మారిపోయింది. దీంతో చంద్రయాన్ 3 మిషన్ లో పాల్గొంటున్న ఇస్రో శాస్త్రవేత్తలు ఇవాళ తిరుమలలో ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ తో పాటు ఇతర శాస్త్రవేత్తలు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ రాకెట్ నమూనాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రయాన్ 3 ప్రయోగం సక్సెస్ కోరుతూ శ్రీవారికి ప్రత్యేక పూజలు కూడా చేశారు. ఇస్రో శాస్త్రవేత్తల రాక సందర్భంగా తిరుమలలో ఉద్వేగ భరిత వాతావరణం నెలకొంది. కాగా..ఇస్రో శాస్త్రవేత్తలు ప్రతీ ప్రయోగానికి ముందు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

# చంద్రయాన్-3 కౌంట్‌డౌన్ షురూ...

**ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరి కోట, జూలై 13:** చంద్రయాన్-3కి చెందిన కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 నిమిషాలకు జీఎస్ఎల్వీ మార్క్ 3 రాకెట్ ద్వారా చంద్రయాన్ స్పేస్‌క్రాఫ్ట్‌ను నింగిలోకి పంపనున్నారు. ఆగస్టు 23 లేదా 24వ తేదీన .. చంద్రుడిపై ఆ స్పేస్‌క్రాఫ్ట్ దిగుతుంది. చంద్రయాన్ క్యాప్సూల్‌లో ల్యాండర్, రోవర్ ఉన్నాయి. 2019లో చెదిరిన కలను ఈసారి నిజం చేసి చూపాలన్న పట్టుదలతో ఇస్రో శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రయోగానికి శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో సర్వం సిద్ధమైంది. ప్రయోగంలో మూడు మాడ్యూల్స్ ఉన్నాయి.ప్రొపల్షన్ మాడ్యూల్: రాకెట్‌ను నింగిలోకి తీసుకుపోయే మాడ్యూల్ ఇది. ఈ మాడ్యూల్.. రాకెట్‌ను భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టి వేరుపడి పోతుంది. ల్యాండర్ మాడ్యూల్: చంద్రుడిపైకి రోవర్‌ను మోసుకెళ్లి దించేది ఇదే. రాకెట్ నుంచి విడిపోయిన తర్వాత నిర్ణీత సుదూర కక్ష్యకు చేరుకొని చంద్రుడివైపు ప్రయాణిస్తుంది. చంద్రుడి ఉపరితలం నుంచి 100 కి.మీ ఎత్తులోని కక్ష్యలోకి చేరుకొంటుంది. దక్షిణ ధ్రువం వద్ద ఉపరితలంపై ల్యాండర్ దిగగానే రోవర్ బయటకు వస్తుంది. చంద్రుడి ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు రూపొందించిన పరికరమే రోవర్. ఇది చందమామపై ఉన్న మట్టి, మంచును పరిశీలించి సమాచారాన్ని భూమికి చేరవేస్తుంది. ఈ రోవర్ జీవితకాలం 14 రోజులు. రంభ-ఎల్పీ, సీహెచ్ఏఎస్టీ ఈ పరికరాలు వాతావరణంలో ప్లాస్మా అయాన్లు, ఎలక్ట్రాన్ల సాంద్రతను, నీటి జాడలను సీహెచ్ఏఎస్టీఈ గుర్తిస్తుంది.40 రోజుల



తర్వాత చంద్రయాన్-3 చంద్రుడిని చేరుకొంటుంది. రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన 16 నిమిషాల తర్వాత ప్రొపల్షన్ మాడ్యూల్ విడిపోతుంది. ఆ తర్వాత ల్యాండర్ భూమి చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరుగుతుంది. అత్యంత సమీపంగా 170 కిలో మీటర్లు, అత్యంత దూరంగా 36,500 కిలోమీటర్ల కక్ష్యలో పరిభ్రమిస్తుంది. అప్పుడు భూ కక్ష్యను వదిలి చంద్రుడివైపు ప్రయాణం మొదలుపెడుతుంది. చంద్రుడిని చేరుకొనేందుకు 40 రోజులు పడుతుంది. దీనికి అతి తక్కువ ఇంధనమే అవసరం పడుతుంది. దీంతో ప్రయోగం ఖర్చు కూడా చాలా తగ్గుతుంది.